# కాష్మోరా కాలనీ...

## జొన్నలగడ్డ... 

“ఎవరన్నా కాలనీకి శ్రీనివాసనగర్, బాలాజీ కాలనీ, వాసవీ నగర్ అని పెట్టుకుంటారు కానీ... ఈ కాష్మోరా కాలనీ ఏమిట్రా, దరిద్రంగా...!! అన్నట్టూ... యండమూరి ఫ్యాన్స్ ఎవరైనాఉన్నారా ఇక్కడ...?” అన్నాడు చిరాగ్గా లాటరీల లోకనాథం.

“అబ్బే! అలాంటి వాళ్ళెవరూ లేరండీ! అసలు మా కాలనీ పేరండీ, కాశ్మీరు కాలనీ అండీ! ఆ దిక్కుమాలిన ఆర్టిస్టుకు చూపు సరిగ్గా ఆనక ‘కాష్మోరా కాలనీ’ అని రాసేడండీ” అన్నాడు గూని గుర్నాథం.

“అఘోరించినట్టుంది! తొందరగా ఆ పేరేదో మార్పించండర్రా, ఆ బోర్డు చూస్తే గుండెల్లో దడగా ఉంది” అన్నాడు లాటరీల లోకనాథం భయం భయంగా బోర్డుకేసి చూస్తూ!

పసుపుపచ్చని బోర్డుమీద ఎర్రటి అక్షరాలతో ‘కాష్మోరా కాలనీ’ ధగధగ మెరిసింది.

“ఆ ప్రయత్నాలు కూడా జరిగాయండీ! మా ఆర్టిస్టు ఆర్ముగం బోర్డు సరిచేస్తుంటే, ఎక్కడి నుంచో ఓ ఎద్దు మీదపడి కుమ్మేసిందండీ! ఆయనింకా ఆస్పత్రిలోనే ఉన్నాడండీ! మరో ఆర్టిస్టును పిల్చామండీ! ఆయన రాయడానికి రెడీ అయి బ్రష్ పట్టుకోగానే గుండెపోటొచ్చి పడిపోయాడండీ!”

“ఇంతకీ పోయాడా, ఉన్నాడా” అడిగాడు లాటరీల లోకనాథం.

“పోయినవారమే దినం కూడా జరిగిందండీ” అన్నాడు గూని గుర్నాథం వినయంగా.

“మరింకెవర్నీ ట్రై చెయ్యలేదా...?”

“చేశామండీ! ఇంతకుముందు హార్టెటాక్‌తో పోయిన హరనాథరావు గారి రెండోఅమ్మాయి ఆ బోర్డు రాస్తానని చెప్పిందండీ, చెప్పిన మర్నాడే ఆ అమ్మాయి కాలేజీ నుంచి మోపెడ్‌లో వస్తుంటే, ఆ అమ్మాయి లవర్ మెడమీద కత్తితో నరికాడండీ. ఆ అమ్మాయి ఐసియూలో ఉందండి...!!” చెప్పాడు గూని గుర్నాథం విషాదంగా....

“నాకేదో కళ్ళు తిరుగుతున్నట్టుగా ఉంది, వెంటనే బండి తిప్పు” అన్నాడు లాటరీల లోకనాథం ఖంగారుగా. పసుపురంగు బోర్డుపై ఎర్రటి అక్షరాలు తళుక్కున మెరిశాయి.

లాటరీల లోకనాథం గూని గుర్నాథానికి వరుసకు బాబాయి. చుట్టపు చూపుగా చాలాకాలం తర్వాత గుర్నాథం ఇంటికొచ్చాడు.

మర్నాడు మర్రిచెట్ట అరుగుమీద పిచ్చాపాటీ కబుర్లు చెప్పుకుంటూ గూని గుర్నాథం, లాటరీల లోకనాథం బఠాణీలు నములుతున్నారు. ఇంతలో ఒకాయన వచ్చి “మీ పక్కింటి పుల్లారావు పళ్ళు విరిగి ఆస్పత్రిలో ఉన్నాట్ట” అన్చెప్పి హడావిడిగా వెళ్ళిపోయాడు.

“అయ్యో పాపం! నిన్న బానే వున్నాడే...!” అనుకుంటూ ఆస్పత్రికెళ్ళాడు, గూని గుర్నాథం కూడా లాటరీల లోకనాథాన్ని వెంటేసుకుని.

మూతి అంతా వాచి, మొహం నిండా కట్లతో అపర ఆంజనేయస్వామిలా దర్శనమిచ్చాడు పుల్లారావు.

“ఎలా జరిగిందేమిటి, ప్రమాదం?” అని అడిగితే.

“ఆయన సిగరెట్ తాగుతూ ఫస్టుషో చూసి, నింపాదిగా నడిచి వస్తుంటే వెనక నుండి ఎవరో బలంగా తోశారట. ముందుకు పడి మూతికి దెబ్బ తగిలి పళ్ళన్నీ రాలి పోయాయి” చెప్పింది భార్య భానుమతి ముక్కు చీదుతూ!

అక్కడి నుండి వస్తుండగా మరో దుర్వార్త తెలిసింది. కాష్మోరా కాలనీలో, మూడో లైన్, నాలుగో వీధిలోని భాగవతం బామ్మగారు కాల్జారి పడిపోయి నడుం

విరిగిందట. ''భాగవతం భామ్మెవరు?'' అడిగాడు లాటరీ లోక నాథం.

''ఆవిడ వయసులో వుండగా, వీధి భాగవతం నాటకా లాడేదిట. అందుకుని అలా పిలుస్తారు'' చెప్పాడు గూని గుర్నాధం. ఆవిడ కొళాయి నీళ్ళ బిందెతో పట్టకొస్తూ అరటి తొక్కలమీద కాలేసి పడిందిట.

ఆ సాయంత్రం గూని గుర్నాధం, లాటరీల లోక నాధం సరదాగా బజారెళ్ళి బజ్జీల బండి వాడి దగ్గర మిరపకాయ బజ్జీలు తింటున్నారు. ''బజ్జీలు చాలా బావు న్నాయి'' అన్నాడు లాటరీల లోకనాథం ఆనందంగా.

ఇంతలో 'పాము, పాము' అని కేకలు వినిపించాయి. అందరూ చూస్తుండగానే నాలుగు పాములు చరచర పాకుతూ వస్తున్నాయి. వాటిని చూసి ఎక్కడి వాళ్ళక్కడ భయంతో, తోసుకుంటూ అటూ, ఇటూ పరుగెత్తారు. బజారంతా గందరగోళంగా తయారయింది. ఈ హడా విడిలో బజ్జీల బండిని ఎవరో నెట్టారు. అది దొర్లు కుంటూ పోవడంతో స్టౌలో మంటలు లేచి, భగ్గున పేలింది. మంటలు వ్యాపించాయి. నలుగురూ చేరి నీళ్ళు చల్లి మంటలార్పారు కాబట్టి సరి పోయింది. లేకపోతే కాష్మోరా కాలనీ కాటికెళ్ళి పోయేదే...!!

ఈ గోలంతా సర్దుమణిగాక గూని గుర్నాధం, లాట రీల లోకనాథం పక్కనున్న చింతచెట్టు దిగి నెమ్మదిగా నడుచు కుంటూ వెళ్ళిపోయారు.

చున్నీలు నెత్తినవేసుకుని కుక్కీ, లక్కీలు కామర్స్ క్లాసు ఎగ్గొట్టి ''రెచ్చిపో'' సినిమా చూసి సైకిళ్ళమీద కబుర్లాడు కుంటూ వస్తున్నారు. కుక్కీ ఎప్పుడు కొబ్బరి

## నా పల్లెటూరి బంగారు బాల్యం

ఏసీ గదుల్లో
పూల పాన్పుల మీద పడుకొని
ల్యాప్‌టాప్‌లతో ఆడుకున్న
హైటెక్ బాల్యం కాదు నాది!
పల్లె వీధుల్లో
వెన్నెల సొనల్లో
జాబిలమ్మతో దోబూచులాడిన
బంగారు బాల్యం నాది!!
వెబ్‌సైట్లలో
సెడ్డీలు మిడ్డీల బొమ్మలతో ఆడుకున్న
గాలీజుతనం కాదు నా బాల్యం!
మట్టిపాత్రలతో కూర బువ్వ వండుకొని
చెక్కబొమ్మల పెళ్ళిల్లు చేసి
విందు భోజనాలు పెట్టిన
చిలిపితనం నా బాల్యం!!

కాలం తెలియకుండా
వీడియోగేమ్‌లతో అతుక్కుపోయి గెంతటం
యాంత్రికత నిండిన బాల్యం కాదు నాది!
పచ్చని పొలాల గట్లపై
పరుగులు తీసి
కోతి కొమ్మచ్చుల ఆటలు ఆడి
జేబుల నిండా
ఈతపళ్ళను, రేగు పండ్లను ఏరుకొని
తాటిముంజలను కొట్టుకొని
ఏటి కొలనుల్లో ఈతలు కొట్టి
చొక్కాలు విప్పి వలలుగా చేపలు పట్టి
మర్రిఊడలమీద ఉయ్యాలలూగిన
తీయని స్మృతులతో నిండిన
మరిచిపోలేనిది నా బాల్యం!
నా పల్లెటూరి బంగారు బాల్యం!!

మక్కుడు దేవులపల్లి

ముక్కలు, కొబ్బరి బిస్కెట్లు... ఇలాంటి కోకోనట్ ప్రొడక్టులు తప్ప వేరేవి తినదు.

ఇహపోతే లక్కీ శుక్రవారం మహాలక్ష్మి. వాళ్ళమ్మకు లాటరీలు, లక్కీడ్రాలు, పట్టుకుంటే పాలపీక, కొట్టు కోండి చూద్దాం, నేనెక్కడో కనుక్కో, వంటింటి వీరనారి, ప్రేమికులకు పదమూడు సూత్రాలు... లాంటి ఎన్నెన్నో టీ.వీ ప్రోగ్రాముల్లో లక్కీ పేరుతో చాలా గిఫ్టులొచ్చాయి మరి.

వాళ్ళొచ్చేదారి కాస్త చీకటిగా ఉంది. ఏడుగంటలే అయినా జనసంచారం, చలివల్ల కాబోలు తక్కువగానే ఉంది. ఇంతలో రెండు వంకాయ బాంబులు వాళ్ళ సైకిళ్ళమీద పడి ఢాం అని పేలాయి. భయంతో ఇద్దరూ అరుస్తూ సైకిళ్ళ నొదిలేసి పరిగెత్తడంలో రోడ్డువార బురద గుంటలో పడిపోయారు. పుస్తకాలు, బ్యాగుల్లో నుంచి పడి చెల్లాచెదరైపోయాయి. కుయ్యో, మొర్రోమని వాళ్ళి ద్దరూ నాలుగేసి దుప్పట్లు కప్పినా వణికిపోతూ కెవ్వు మంటున్నారు. ఏమై ఉంటుందబ్బా...?

గూని గుర్నాథం ఇవన్నీ ఆలోచించి... చించీ, మెదడు వేడెక్కితే, కాసిని టీ తాగి, రోడ్డెక్కాడు. కూడా లాటరీల లోకనాధం లేడు. ఎందుకంటే చికెన్ గున్యా జ్వరంతో మంచం ఎక్కాడు కాబట్టి.

ఆలోచిస్తూ గుడివద్దకు వెళ్ళి కోనేటిలో కాళ్ళు కొడుక్కొని, మండపంలో కూర్చు న్నాడు. గర్భగుడి తాళాలు తీయలేదు. పూజారి పున్నా రావేడబ్బా? అను కుంటుండగా మల్లెపూలమ్మే మస్తా నమ్మ కనిపించింది. పూజారి ఏడీ అని అడిగితే చెప్పింది.

పూజారి పున్నారావు మడిగట్టుకొని ప్రసాదాలు పట్టుకొస్తుంటే, కుక్కమీద పడిందట. కిందపడిపోయి ఒళ్ళంతా దెబ్బలు తగిలి అల్లాడుతున్నాడట.

'ఛీ! నిద్రలేచిందగ్గిరినుండీ, అన్నీ వెధవవార్తలే! ఈ కాష్మోరా కాలనీకి పొయ్యేకాలం వచ్చినట్లుంది' అని తిట్టుకుంటూ బయటకు నడిచాడు గూని గుర్నాథం.

దేవాలయం వెనకవైపు పాడుబడిన మంటపం నుండి మాటలు, సన్నగా నవ్వులు వినిపించాయి. చుట్టూ పరి కించాడు. చీకట్లు ముసురుతున్నాయి. చుట్టుపక్కల ఎవరూ తిరగడంలేదు. అనుమానంవేసి కాస్త ముందుకు నడిచి, మంటపం చేరుకున్నాడు. బూజులు భయం కరంగా వేలాడుతున్నాయి. విరిగిన స్తంభాలు అడ్డ దిడ్డంగాపడివున్నాయి. ఓ చిన్న కంత కనిపించింది. అందులో నుండి లోపలికి చూశాడు. లోపల ఇద్దరు మనుషులు. ఆడ, మగ గొంతులు సన్నగా వినిపిస్తు న్నాయి.

''ఒసే, కనకం! మనమేసిన ఐడియాలు పనిచేశా యంటావా?'' అంటోంది మగగొంతు.

''అవును, సూరిమావా! మనమేదో అష్టకష్టాలు పడి ఇక్కడ చాటుమాటుగా కలుస్తుంటే అందరూ కళ్ళల్లో నిప్పులు పోసుకునే వాళ్ళే!'' అంది ఆడగొంతు.

''ఆ పుల్లారావుగాడు నాకు అప్పిచ్చి రోజూ వొడ్డీ గుంజుకుంటున్నాడా! మొన్నేదో యాపారం లేక వొడ్డీ లేదన్నానని, నా కొట్లో సామానెత్తుకుపోతాడా? నాకెంత నష్టం వొచ్చిందో తెల్సా! అందుకే మాబాగా అయింది శాస్తి...!!'' అంది మగగొంతు.

ఆ గొంతు సున్నుండలు అమ్మే సూరిగాడు, ఆడ గొంతేమో కనకాంబరాలమ్మే కనకమాలచ్చిగా గుర్తు పట్టాడు గూని గుర్నాధం.

''అందుకే మావో! మా తమ్ముడిచేత పూటుగా తాగించి, ఎనకనించీ ఒక్క తోపు తోయించా! ఊపుగా పడ్డాడేమో, ముసిలాడికి పళ్ళు మొత్తం రాలిపోయి నాయి'' అంది కనకం సంబరంగా.

''మరి భాగోతాల బామ్మకేమయిందే?'' అన్నాడు సూరిగాడు.

''ఏవుందీ? రోజూ నా దగ్గర పూలు తీసుకొని డబ్బులు ఎగ్గొట్టింది. పైగా డబ్బులడుగుతున్నానని నీమీదా, నామీద ఊరంతా చెప్పింది. అందుకే నీళ్ళబింది తెచ్చేటప్పుడు అరటి తొక్కలేశా'' అంది కనకం.

గూని గుర్నాధానికి వీళ్ళ మాటలు విని గుర్తొచ్చింది, ఈ మధ్య గోగినేనిపురం గొర్రెల సంతలోసూరిగాడి పెళ్ళాం కోతుల కోమలి, కనకాంబరాల కనకం జుట్లూ జుట్లు పట్టుకొని, కొప్పులూడిపోయేలా తన్నుకున్నారు ఓహో! ఇదన్నమాట సంగతి....!! వీళ్ళ మాటలు ఊళ్ళో చెప్పేననుకో, నాసామిరంగా... పండగే పండగ...'' అనుకుని పళ్ళు నూరాడు గూని గుర్నాధం.

''మరి బజ్జీల బుల్లెయ్యను ఏం చేశావ్, మావా?'' అడిగింది కనకం.

''మనూళ్ళో పాములుపట్టే పోలయ్యగాడితో మాట్లాడి, వాడి బండి దగ్గర పాముల్ని వొదలమని చెప్పాను. దెబ్బకి దెయ్యం వొదిలింది. వాడు పరిగెత్తు తుంటే రిక్షా తగిలి కాలు విరిగిందంట. పుత్తూరు పోయాడు కట్టుకట్టించుకోను. లేకపోతే నీ చెయ్యిపట్టు కుని కారుకూతలు కూస్తాడా?'' అన్నాడు సూరిగాడు ఆవేశంగా.

''మరయితే, కనకమా! ఆ కాలేజీ పిల్లలు... ఏం

## నిలద్రొక్కుకుందని చెప్పవచ్చు!

ఖాకీలంటే భయం భయం
ప్రజలకు
పోలీసోళ్ల సోపతంటే
మహాభయం
దారుణ మారణకాండను చూసి
స్పందించరని అపప్రథ
రాజకీయాల రంకు
కులమతాల సుంకు
వ్యవస్థ బొంకు
పై అధికారులు - కోర్టులు
జులుమ్-జబర్దస్తీ-జైళ్ళు
బందులు-ఘెరావ్
ఉద్యమాలు, కర్ఫ్యూలు
రాస్తారోకోలు, గస్తీలు
ఒత్తిళ్ళకు లొంగి
ఊడిగం చేస్తుంటారు
సామాన్యుల రక్షకుల
పోలీస్ అన్న పేరు
సంపాదించిననాడు
ప్రజాస్వామ్యం
నిలదొక్కుకుందని చెప్పవచ్చు!

**యస్.యస్.రెడ్డి**

పేర్లవీ, లక్క, కుక్కలకేమయిందే? పడిపోయారుట?'' అడిగాడు సూరిగాడు.

''అక్కమ్మ, కుక్కమ్మలను ఏడిపించేదానికి ఎవురో ఆకతాయి కుర్రోళ్ళు టపాసులు పేల్చారంట... పాపం ఆడకూతుళ్ళిద్దరూ దడుసుకున్నారు'' అంది కనకం జాలిగా.

''మరి గంటయ్యగాడో...?'' ప్రశ్నార్థకంగా అడిగాడు సూరిగాడు.

పూజారి పున్నారావు గుళ్ళో ఉన్నంతసేపూ గంట వాయిస్తూనే ఉంటాడు. అందుకని అతగాడికి 'గంటయ్య' అని వీళ్ళిద్దరూ పేరు పెట్టారు.

''మనిద్దర్నీ ఇక్కడ పట్టుకొని, నానా మాటలడిగాడుగా, పైగా నా చెయ్యిపట్టుకొని సూరిగాడినొదిలెయ్, నా దగ్గరుండు, మహారాణిలా చూసుకుంటానన్లేదూ? అందుకే ప్రసాదాలెత్తుకొచ్చేటయింకి మా తమ్ముడిచేత చెట్టుమీదనుండీ కుక్కను పడేయించా! అది మీదపడి ఒళ్ళంతా కరిచిందంట దెబ్బలు కూడా మోపుగానే తగిలాయి లే! ముసలి నక్కకు...'' అంది కనకం అక్కసుగా.

''కనకం, ఓసారి బయట చూడు, ఎవరైనా మన మాటలు విన్నారేమో! కొంపలంటుకుంటాయ్ మరి'' అన్నాడు సూరిగాడు.

''మా తమ్ముడిని కాపలా పెట్టాన్లే మావా! వాడికి నల్ల కోటుంది. అదేసుకుని సుట్టుపక్కల కాస్త తిరగమన్నా. ఎవురైనా ఇటుకేసి వొస్తే కర్రపుచ్చుకొని ఒక్కటి తగిలించమన్నా'' అంది కనకం ధీమాగా.

గూని గుర్నాధానికి కనకం మాటలు విని ముచ్చెమటలు పోశాయి. చిన్నగా తలెత్తి చూస్తే చీకటి బాగా పడింది. చుట్టూ ముళ్ళపొదలు, చెట్లు త్వరగా వెళ్ళాలని గబగబా ముందుకు నడిచాడు. ముళ్ళకంప కాల్లో దిగిందేమో తూలిపడుతుండగా, తలమీద ఏదో బరువుగా పడింది. కుప్పకూలిపోయాడు.

రాత్రి ఎనిమిది గంటలకు స్పృహతప్పిన గూని గుర్నాధంతో వెళ్తున్న 108 వాహనాన్ని చూసి నిశ్శబ్దంగా నవ్వుకుంది కాష్మోరా కాలనీ బోర్డు. వాహనం తాలూకు లైట్ల కాంతిలో మరోసారి పసుపురంగు బోర్డుపై ఎర్రటి అక్షరాలు ధగధగమెరిశాయి. ■